APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్




**2,700 కొవిడ్ కేసులు**

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 01 - 06- 2025 | సంపుటి : 15 | సంచిక : 297 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# క్యాబినెట్‌లో బెర్త్ ఎవరికి? ఎర్త్ ఎవరికి?

- తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఒక డైలీ ఎపిసోడ్?
- క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యం?
- ఆ నలుగురు మంత్రులకు పీఏసీలో చోటు ఎందుకు దక్కలేదు?
- రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియామకంపై చర్చ?
- ప్రస్తుత క్యాబినెట్ నుంచి కొండా సురేఖ అవుట్? ఖాయం!
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయం కూడా కొలిక్కి!

**చెన్నూరి అన్వేషి- ప్రత్యేక ప్రతినిధి, నీలగిరివార్త :**


క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యం రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది కాంగ్రెస్ నేతలకే అర్థం కాని ఆయోమయం. క్యాబినెట్ విస్తరణ వేళ? అంతలోనే చిన్న ట్విస్ట్?ఆ తర్వాత ఏదో ఒక అప్డేట్? రేపోమాపో ప్రకటన అంటూ లీకులు. మంత్రి పదవుల భర్తీ వేళ తెలంగాణ కాంగ్రెస్‌లో రోజుకో ఇంట్రెస్టింగ్ టాపిక్ తెరమీదకు వస్తోంది. ఒకవైపు పార్టీ కీలక కమిటీలను భర్తీ చేస్తూ మరోవైపు క్యాబినెట్ బెర్తుల భర్తీపై రంగం సిద్ధం చేస్తోందట అధిష్టానం. క్యాబినెట్‌లో బెర్త్ ఎవరికి? ఎర్త్ ఎవరికి? ఆ మంత్రులకు పీఏసీలో చోటు ఎందుకు దక్కలేదు? కీలకమైన వాటి విషయంలో పార్టీ అధిష్టానం ఆలోచన ఏంటి? తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ డైలీ ఎపిసోడ్ అయిపోయింది. రోజుకో ట్విస్ట్.. క్లైమాక్స్‌లో ఇంటర్వెల్ రేంజ్‌లో ఏదో ఒక అడ్డంకి వచ్చి పడు తూనే ఉంది. అయితే ఈసారి అన్నింటినీ క్లియర్ చేస్తూ పార్టీ అధిష్టానం ముం దుకెళ్తోందట. జూన్ మొదటి వారంలో క్యాబినెట్ విస్తరణ చేయాలని ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల టాక్! అందుకు అనుగుణంగా పార్టీ కమిటీలను కూడా ఒక్కొక్కటిగా భర్తీ చేస్తోంది. పార్టీ అతి కీలకమైన పీఏసీ తో పాటు అడ్వైజరీ, క్రమశిక్షణ కమిటీ, డీలిమిటేషన్ కమిటీ, సంవిధాన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీఆదేశాలు జారీ చేసింది. దీంతో మిగతా వాటికి లైన్‌క్లియర్ అయిందనే చర్చ పార్టీలో జోరుగా నడుస్తోంది.

**ఆ నలుగురు మంత్రులకు**

**పీఏసీలో చోటు ఎందుకు దక్కలేదు?**

కమిటీల నియామకంతో క్యాబినెట్ కూర్పుపై ఇన్ డైరెక్ట్‌గా ఇండికేషన్ ఇచ్చినట్లేననే పార్టీలోఅంతర్గత చర్చ

మిగతా 2వ పేజీలో..




## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు



- కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**

కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న

మిగతా 2వ పేజీలో..



## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సీఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్- నీలగిరివార్త :**

భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా

మిగతా 2వ పేజీలో..

## జూన్ 10న భారత్ బంద్!

పిలుపునిచ్చిన మావోయిస్టులు



2 లో..

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు



- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రంలో గోశాలలు!



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు

మిగతా 2వ పేజీలో..

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం



- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు

**కోనసీమ :**

కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని

మిగతా 2వ పేజీలో..

## కాళేశ్వరం కుంభకోణంలో ముద్దాయి ఎవరో? చెప్పిన మంత్రి పొంగులేటి

- సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా పలు అంశాలపై చర్చ
- అవినీతిలో అసలు ముద్దాయి ఎల్‌అండ్‌టీ కంపెనీ అన్న మంత్రి
- తప్పులు చేసి దబాయిస్తే తప్పుల ఒప్పులయితవా?
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించలేదు
- కవిత తిరుగుబాటు టీ కప్పులో తుఫాన్ మాత్రమే!
- ఆమె కాంగ్రెస్‌లోకి వచ్చే అంశంపై మాట్లాడేంత పెద్ద నాయకుడ్ని కాను
- తమ పార్టీలోచేరినా,మంత్రి పదవిచ్చే అంశం మాట్లాడే అర్హత తనకులేదు
- రేవంత్ రెడ్డి తరువాత తానెప్పుడు నెంబర్ 2 అని చెప్పలేదని స్పష్టం





## పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

- ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన

**హైదరాబాద్- నీలగిరివార్త :**

పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి, సిఎం రేవంత్‌రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత

మిగతా 2వ పేజీలో..

## బీఆర్ఎస్, బీజేపీ విలీనం నిజమేనా?

- స్పందించిన బీజేపీనేత ఏలేటి!
- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి డిమాండ్
- కేసీఆర్ ఒప్పుకోకనే కవిత అసంతృప్తి
- ఇతర పార్టీలను కలుపుకునే అవసరం బీజేపీకి లేదు

ఏ పార్టీని విలీనం చేసుకోవాల్సిన అవసరం బీజేపీకి లేదని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తేల్చి చెప్పారు.




2 లో..

## బిజెపిలో ఎప్పటికీ బిఆర్ఎస్ కలవదు

విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే.. మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో చారి మీడియాతో మాట్లాడారు.



## కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2 లో..

# జూన్ 10న భారత్ బంద్!

- పిలుపునిచ్చిన మావోయిస్టులు
- నంబాల్ ఎన్‌కౌంటర్‌పై నిరసన
- మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల



**రాయ్‌పూర్ :** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పని చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టుబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళుతున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లూ వీరమరణం పొందుతున్నారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు(70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు.

# 2,700 కొవిడ్ కేసులు

**ఏడుగురు మరణం.. దేశవ్యాప్తంగా నమోదు**

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీవ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలా 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# బిజెపిలో ఎప్పటికీ బిఆర్‌ఎస్ కలవదు

**మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి**



**హైదరాబాద్ :** బీఆర్‌ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూద నాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్‌ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్‌ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్‌ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్‌ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్‌ఎస్ ఉంటు-ంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

# బీఆర్‌ఎస్, బీజేపీ విలీనం నిజమేనా?

- స్పందించిన బీజేపీనేత ఏలేటి!
- వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి డిమాండ్
- కేసీఆర్ ఒప్పుకోకనే కవిత అసంతృప్తి
- ఇతర పార్టీలను కలుపుకునే అవసరం బీజేపీకి లేదు



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

బీఆర్‌ఎస్ బీజేపీలో విలీనం కాబోతున్నదని అందుకు తాను అడ్డం ఉన్నాననే దూరం పెడుతున్నారంటూ కవిత చేసిన కామెంట్లు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్‌ఎస్ పార్టీ మొత్తం ఇరుకున పడింది. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. కవిత కామెంట్లపై తనదైన రీతిలో స్పందించారు. కవిత ప్రసంగం మొత్తం ఉంటే ఆమె కేటీఆర్ విషయంలోనే అసంతృప్తిగా ఉన్నారన్నదని క్లియర్ అయ్యిందని పేర్కొన్నారు. ఇతర పార్టీలను విలీనం చేసుకోవాల్సిన అవసరం బీజేపీకి లేదని తేల్చి చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీలో పదవులు మొత్తం కేటీఆర్ కే ఇస్తున్నారని ఆస్తులు కూడా ఆయన తీసుకుంటున్నారన్న ఆవేదన కవితలో ఉందని వ్యాఖ్యానించారు. తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేస్తున్నదని ఇందుకు కేసీఆర్ ఒప్పుకోకపోవడంతోనే కవిత అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారని పేర్కొన్నారు. కవిత చేస్తున్న ఆరోపణతో బీఆర్‌ఎస్ ఇమేజ్ రోజురోజుకు పడిపోతున్నదని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాలుగు స్థంబాల మధ్య కుప్పకూలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పతనం అవుతున్నదని బీజేపీ బలపడుతున్నదని చెప్పుకొచ్చారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు.

# కాళేశ్వరం కుంభకోణంలో ముద్దాయి ఎవరో? చెప్పిన మంత్రి పొంగులేటి

- సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా పలు అంశాలపై చర్చ
- అవినీతిలో అసలు ముద్దాయి ఎల్అండ్‌టీ కంపెనీ అన్న మంత్రి
- తప్పులు చేసి దబాయిస్తే తప్పుల ఒప్పులయితవా?
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించలేదు
- కవిత తిరుగుబాటు టీ కప్పులో తుఫాన్ మాత్రమే!
- ఆమె కాంగ్రెస్‌లోకి వచ్చే అంశంపై మాట్లాడేంత పెద్ద నాయకుడ్ని కాను
- తమ పార్టీలోచేరినా,మంత్రి పదవిచ్చే అంశం మాట్లాడే అర్హత తనకులేదు
- రేవంత్ రెడ్డి తరువాత తానెప్పుడు నెంబర్ 2 అని చెప్పలేదని స్పష్టం

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో అసలు ముద్దాయి ఎల్ అండ్ టీ కంపెనీ అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఎల్అండ్‌టిని ఎవరు నడిపించారో? అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. కాళేశ్వరం కమీషన్ స్వతంత్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తమ ఆధీనంలో ఉన్నట్లయితే తొలి ముద్దాయిని ఎప్పుడో? విచారణకు పిలిపించేవాళ్లమని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన మీడియా తో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ పలు విషయాలపై చర్చించారు.

**తప్పులు చేసి దబాయిస్తే తప్పుల ఒప్పులయితవా?**

కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన తప్పులు బయటపడ్డా దబాయిస్తే ఒప్పులు అయిపోతాయా అంటూ ప్రశ్నించారు. ఎల్ అండ్ టీ మోసాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారన్నారు. జ్యుడిషియల్ కమీషన్ రిపోర్ట్ ప్రభుత్వానికి అందగానే ఆమోదం తెలిపి అన్ని రిపోర్ట్‌లను బయట పెడతామన్నారు. కమీషన్ నివేదికపై మంత్రివర్గంలో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. శిశుపాలుని తప్పులు లెక్క ఇప్పటికే కేసీఆర్ చేసిన 99 తప్పులు పూర్తి అయినట్లు కాళేశ్వరం వందో తప్పు అని శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించలేదు**

కనీస ప్రమాణాలు పాటించకుండా, అనుమతులు లేకుండా ఇష్టారాజ్యం గా కాళేశ్వరంప్రాజెక్టును నిర్మించారని మండిపడ్డారు. నదిలో ప్రవహించే ఇసుకపై బ్యారేజి కడితే పటిష్టంగా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. తాము నిపుణులం కాదని కేసీఆర్ నిపుణుడు అయితే రిపోర్టును తయారుచేసి కమీషన్‌కు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే మేడిగడ్డ కూలింది కాబట్టి సరిపోయింది, లేదంటే మేమే కూల్చామని దుష్ప్రచారం చేసేవారన్నారు.

**కవిత తిరుగుబాటు టీ కప్పులో తుఫాన్ మాత్రమే!**



కవిత సమస్య టీ కప్పులో తుఫాన్ లాంటిదని, ఆమె కాంగ్రెస్ లోకి వచ్చే అంశంపై మాట్లాడేంత పెద్ద నాయకుడిని కాదని, పార్టీలో నేను కార్యకర్తను మాత్రమేనని పొంగులేటి స్పష్టం చేశారు. ఆమె పార్టీలో చేరినా, మంత్రి పదవి కట్టబెట్టినా ఆ అంశంపై మాట్లాడే అర్హత తనకు లేదన్నారు. బీజేపీలో బీఆర్‌ఎస్ పార్టీ విలీనం చేస్తారని కవిత అంటున్న విషయం మీడియాలో చూస్తున్నానన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరువాత తానెప్పుడు నెంబర్ 2 అని చెప్పలేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కు ఈడీతో మంచి స్నేహం ఉందని, తనకంటే ఆయనకే ఈడీ గురించి ఎక్కువ తెలుసునని అన్నారు. కేటీఆర్ కు ఢిల్లీలో బీజేపీ పెద్దలతో మంచి దోస్తానా ఉందని, తన వద్దకు ఈడీ అధికారులు ఎప్పుడూ రాలేదు. నా కూతురు ఇంటికి వెళ్లిన విషయం వాస్తవమన్నారు. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అంశం మా పార్టీకి సంబంధించిందని ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి రాహుల్ గాంధీని ఖచ్చితం గా కలవాలనేది నిబంధనల లేదన్నారు. రాహుల్ తో రేవంత్ కు మంచి సంబంధాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి

పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారా హిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పులే, సావిత్రిబాయి పులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

మొదటి పేజీ తరువాయి

తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడి ఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈఅద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడి ఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు.మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీలో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించు కోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు.

# రాష్ట్రంలో గోశాలలు!

మొదటి పేజీ తరువాయి

గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందుకోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇరుకుస్థలాల్లో కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరి శీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సం బంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాల న్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయ నున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజెపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజెపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకేని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్‌ఎస్ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.

# పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళిలోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు- ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్‌కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు- వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు హరీష్‌రావు సూచించారు.

# క్యాబినెట్‌లో బెర్త్ ఎవరికి? ఎర్త్ ఎవరికి?

మొదటి పేజీ తరువాయి

జరుగుతోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ పీఏసీలోకి నలుగురు మంత్రులు మినహా అందరికి అవకాశం కల్పించారు. పీఏసీలో క్యాబినెట్ మంత్రులందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మెన్షన్ చేసినా నేరుగా ఆ నలుగురు మంత్రుల పేర్లు లేకపోవడం చర్చకు దారితీస్తోంది.

**ప్రస్తుత క్యాబినెట్ నుంచి కొండా సురేఖ అవుట్? ఖాయం!**

ప్రధానంగా పీఏసీలో కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఛాన్స్ దక్కలేదు. వీరిలో కొండా సురేఖకు క్యాబినెట్ నుంచి కచ్చితంగా ఉద్వాసన పలుకుతారనే చర్చ బలంగా నడుస్తోంది. అందుకే ఆమె ప్లేస్‌లో పీఏసీ కమిటీలోకి అదే సామాజికవర్గం మున్నూరు కాపుకు చెందిన ఆది శ్రీనివాస్‌కు కమిటీలో చోటు దక్కిందంటున్నారు. దీని ద్వారా మంత్రివర్గంలో కూడా ఆది శ్రీనివాస్‌కు పక్కా ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇక మిగతా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఎందుకు ఛాన్స్ రాలేదనే చర్చ జరుగుతోంది. పీఏసీ కమిటీలో ఛాన్స్ దక్కని మిగతా ముగ్గురు మంత్రులకు చెందిన సేమ్ సామాజిక వర్గం నుంచి ఇతర నేతలకు అవకాశం కల్పించడం లో వ్యూహం ఏమై ఉంటుందనే చర్చ జరుగుతోంది. మంత్రి జూపల్లి సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్ రావుకు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సామాజికవర్గానికి చెందిన సుదర్శన్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ్ కుమార్‌కు ఛాన్స్ దక్కింది. ఇలా వీరికి ఛాన్స్ ఇవ్వడంలో మతలబు ఏంటనేది? హాట్ టాపిక్‌గా మారింది. ప్రేమ్‌సాగర్ రావు,సుదర్శన్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జెట్టి కుసుమ్ మాత్రం ఏ సభలో కూడా ప్రాతినిధ్యం లేదు. అయితే మంత్రి తుమ్మల పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనరు కాబట్టి ఆ ప్లేస్‌లో సీనియర్ నేత జెట్టికి అవకాశం ఇచ్చారనే టాక్ ఉంది.

**రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియామకంపై చర్చ?**

పీఏసీలో మంత్రులకు చోటు కల్పించకపోవడం ఒక చర్చ అయితే. రాజ్యాంగ బద్ద పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియమించడంపై చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్‌గా ఉన్న సిరిసిల్ల రాజయ్య, రైతు కమిషన్ మెంబర్‌గా ఉన్న రాములు నాయక్‌కు పీఏసీలో చోటు కల్పించడం చర్చకు దారి తీసింది. రాజ్యాంగ బద్ద పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది? కాంగ్రెస్ నేతలకే అర్థం కావటం లేదని అయితే పీఏసీ కమిటీ లిస్ట్‌లో ఎవరికి చోటు కల్పించారో? ఎవరు ఎంపిక చేశారో?కూడా పీసీసీ చీఫ్‌తో సహా ఎవరికి కూడా తెలియదని విశ్వశనీయ వర్గాల సమాచారం. అధిష్టానం డైరెక్టుగా లిస్ట్ ఇచ్చినట్లు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి

**పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయం కూడా కొలిక్కి!**

ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయంలో కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సంపత్ కుమార్, బలరాం నాయక్, రోహిణ్ రెడ్డి, ఫహీం ఖురేషిల పేర్లు దాదాపు ఖరారైనట్లు చర్చ జరుగుతోంది. ఈ కమిటీ విషయంలో స్పష్టత రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ల పోస్టులను భర్తీ చేస్తారట. ఒక్క పీఏసీ కమిటీ నియామకం రకరకాల చర్చలకు దారి తీస్తోంది. క్యాబినెట్ కూర్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ ల నియామకానికి అదొక ఇండికేషన్ అంటున్నాయి హస్తం పార్టీ వర్గాలు. క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యంలో ఛాన్స్ దక్కే లక్కీ పర్సన్ పేర్ల విషయంలో ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత రానుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం
1 -6 -2025




## ఎక్కువమార్కులు వచ్చినవిద్యార్థినీ వారికి మెడల్స్ అందజేత

**అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నేత డాక్టర్ సుధాకర్**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ మెంబర్ సనత్ నగర్ కోట నీలిమ**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నీలగిరివార్త

సికింద్రాబాద్ పద్మారావు నగర్ స్కందగిరి దేవాలయం లో కంచి పీఠాధిపతుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఏఐసీసీ మెంబర్ సనత్ నగర్ ఇన్చార్జి డాక్టర్ కోట నీలిమ గారు మరియు బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణా రావు రామకృష్ణాపురంశ్రీ ప్రసన్నఆంజనేయ స్వామి దేవస్థానం డైరెక్టరు బ్రాహ్మణ సంఘనేత కానాల శ్యాంసుందరరావు ఊరె ప్రసాద రావు పాల్గొన్నారు.ఎక్కువ మార్కులువచ్చిన విద్యార్థినీ వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో గౌరవ పెద్దలు నీలకంఠం, మధుసూదన్ రావు రవికుమార్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సమితి గౌరవ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు డాక్టర్ కోట నీలిమ చేతుల మీదుగా పంచాంగ ఆవిష్కరణ చేయించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**6 నాటికి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కావాలి.**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లాలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల ఎంపిక, పొజిషన్ సర్టిఫికెట్లు, రెవెన్యూ సదస్సులు, రాజీవ్ యువ వికాసం, టూబీహెచ్కె ఇళ్ళు, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకంపై ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ డిఈ సిద్ధార్థ నాయక్, ఆయా మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి సంబంధించిన వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో మొదటి దశలో రూ. 50 వేలు, రూ.లక్షలోపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను జూన్ 9 నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల స్థాయిలో పూర్తి చేసిన తర్వాత ఆ జాబితాను సబ్సిడీ రుణాల మంజూరు నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి పైలెట్ గ్రామాలలో ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాల పనులను వేగంగా పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు పూర్తి చేయాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాలు ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తారని, లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 6 నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలన్నారు. జూన్ 9 నాటికి 100% నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయా లన్నారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అదనంగా బఫర్ లిస్టు సిద్ధం చేయాలన్నారు. జూన్ 6 తేదీ నాటికి పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలకు ముగ్గులు పోసి ప్రారంభించకపోతే తదుపరి చర్యలు తీసు కోవాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఏఈలు సమన్వయం తో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవం తంగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ చివరి నాటికి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకునే విధంగా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పైలట్ మండలంగా ఎంపికైన నడికూడ మండలంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరి ష్కరించాలని పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, నడికూడ తహసీల్దార్ రవీందర్ రెడ్డిని ఆదేశించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## డబ్బులు డబుల్ చేస్తామని నమ్మించి 150 కోట్లు మోసం

**1530 మంది దగ్గర వసూలు చేసిన పెంగ్విన్ సెక్యూరిటీ సర్వీసెస్**





చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

1530 మంది దగ్గర రూ.150 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన పెంగ్విన్ సెక్యూరిటీ సర్వీసెస్.హైదరాబాద్ చింతల్ పరిధిలోని సూర్యనగర్ లో ఉన్న రిడ్జ్ టవర్స్ లో పెంగ్విన్ సెక్యూరిటీ సర్వీసెస్ అనే సంస్థ నిర్వహిస్తున్న మహారాష్ట్రకు చెందిన వడైగర్ బాలాజీ (35), తండ్లే చౌదరి స్వాతి (30), గతంలో ఎల్బీనగర్, అత్తాపూర్ లోనూ కార్యాలయాలను నిర్వహించిన నిందితులు. రూ.లక్ష డిపాజిట్ చేస్తే 16 నెలల్లో రెండింతలు ఇస్తామని నమ్మించి ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసిన నిందితులు ఒక్కొక్కరు రూ50 లక్షల నుండి రూ.కోటి వరకు డిపాజిట్ చేయగా, వీరిలో కొంతమందికి అధిక వడ్డి చెల్లించిన నిర్వాహకులు.దీంతో అధిక వడ్డీ రావడంతో వారి స్నేహితులు, బంధువులతో సైతం డిపాజిట్ చేయించిన బాధితులు.16 నెలల గడువు ముగిసినవారు గత రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా డబ్బు చెల్లించని నిర్వాహకులు .ఈ నెల 30వ తేదీన దాదాపు 100 మంది బాధితులు కార్యాలయానికి చేరుకోగా, కార్యాలయం మూసివేసి ఉండడంతో మోసపోయామని గ్రహించిన బాధితుల ఫిర్యాదు మేరకు నిర్వాహకుల్లో ఒకరైన స్వాతిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.

## ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం "ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం" సందర్భంగా వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా పొగాకు నిరోధక అవగాహన కార్యక్రమాన్ని న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ కోర్ట్ న్యాయమూర్తి నారాయణ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.శ్రీధర్, హనుమకొండ జిల్లా వైద్య–ఆరోగ్య శాఖ అధికారి డా.ఏ.అప్పయ్య, మెడికల్ ఆఫీసర్ డా.మోహన్ సింగ్, డా. శ్రీనివాస్, పల్మనాలజిస్ట్ డా.పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా అనేక విధాలుగా చెడుగా ప్రభావితం చేస్తుంది అని తెలిపారు. పొగాకు వినియోగదారులలో అవగాహన కల్పించడం దానిని మానేయడానికి తగిన కారణాలను అందించేందుకు కృషి చేయాలన్నారు. పొగాకు కోరికను అధిగమించడానికి తన దృష్టి మరల్చుకుని పొగ రహిత ప్రాంతానికి వెళ్లడం, వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి యోగా మరియు సంగీతం వంటి ప్రత్యామ్నాయ సడలింపు పద్ధతులను ప్రయత్నించాలని సూచించారు.హనుమకొండ ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "పొగాకు వినియోగం వలన కలిగే చెడు ప్రభావాలను వివరించారు. పొగాకు వాడకం గుండె ఊపిరితిత్తులను ప్రభావితం చేసే వ్యాధులకు దారితీస్తుంది, ధూమపానం గుండెపోటులకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంటుంది కనుక పొగాకు కు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ముఖ్యంగా యువత పొగాకునకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరితో న్యాయమూర్తులు పొగాకు రహిత ప్రతిజ్ఞ ను చేపించారు.

## ఎంపీ రవిచంద్ర సన్నిహితుని కొడుకు స్వర్గీయ అశోక్‌కు ఘన నివాళులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సన్నిహితుడు సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు స్వర్గీయ అశోక్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై మే నెల 21వతేదీ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శనివారం అశోక్ దశదిన కర్మకాండ ఇనుగుర్తిలో జరిగింది.ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.


## పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్న శ్రీనివాస్





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త:

వరంగల్ నగరంలోని 36వ డివిజన్ కు చెందిన ఎల్. శ్రీనివాస్ లాంటి సమాజ సేవకులు ఊరికోక్కరు ఉంటే సమాజం, సంగం అభివృద్ధి కి నోచుకుంటుందని పలువురు సామాజివేత్తలు తమ అభిప్రాయాన్ని ముక్త కంఠంతో వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శ్రీనివాస్ తను శ్రమిస్తూ అంచేలం చెలుగా ఎదుగుతూ అభివృద్ధి చెందాడని తాను ప్రారంభ దశలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద గోలి సోడాలు విక్రయించే వాడని పలువురు శ్రీనివాస్ జీవిత చరిత్ర తెలిసిన వారు పీపుల్స్ డైరికి క్లుప్తంగా వివరించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేకర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయానికి శ్రీనివాస్ను పిలు పించుకొని సమాజానికి తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి శ్రీనివాస్ ను సన్మానం చేసిన సంఘటనలు ఉన్నాయి. గతంలో కాజిపేట్ నుండి విజయవాడ వైపు వెళుతున్న పాసెంజర్ రైలు విరిగిన పట్టాను గమనించకుండా వెళుతుండడంతో గమనించిన శ్రీనివాస్ తనతో పాటు మరికొంతమంది యువకులతో పట్టాలపై సాగిపోతున్న రైలు అబ్బాణికుంట మైసమ్మ సమీపంలోకు అడ్డుగా ఎర్రరంగు చొక్కాలతో ఎదురు నిలిచి రైలను నిలుపుదల చేయడంతో ఎందరో ప్రాణాలను రక్షించిన వారు కావడం కారణంగా ఆనాడు రైల్వే అధికారులు శ్రీనివాస్‌ను సికింద్రాబాద్‌కు పిలుపించుకొని గణంగా సన్మానం చేసినట్టు శ్రీనివాస్ అభిమానులు ఆధారాలతో పీపుల్స్ డైరీ కి తెలిపారు.ఎల్. శ్రీనివాస్ ప్రజల కు పేద ప్రజలంటే, వారికి సేవచేయడమంటే తనకు వెన్నతో పెట్టిన విద్య అని, స్థానిక ప్రజలకు ఏ ఆపద సంబవించిన తన శక్తి మేరకు నేనున్నానంటూ ఆర్థికంగా సేవ లందిస్తూ పేద ప్రజల గుండెలో చేదురని ముద్రగా నిలిచాడని స్థానికులు శ్రీనివాస్ గూర్చి నిర్మొహమాటంగా వెలుబుచ్చారు. మహమ్మారి కరోనా సమయంలో కూడా దైర్యంతో శ్రీనివాస్ పేద ప్రజలఇండ్లకు చేరి విలువైన సేవలు అందించాడని, అవు షాదాలు, వంట సామాగ్రీ ఇంటింటికి చేర్చాడని స్థానికులు తెలి పారు. ప్రజల అభిమానంతో దీవెనలతో ఆర్థికంగా ఎదిగి నప్పుడికి ప్రజలకు సేవచేసే విధానంలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదని స్థానికులు గర్వాంగ వెలుబుచ్చారు.నేటికీ ప్రతినెల 42ని రుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందచే స్తున్నట్లు, పేద ప్రజల కుటుంబాలకు చెందిన వారి ఇంటిలో ఆడపిల్ల వివాహానికి 21000.రూపాయలు అంద చేస్తూ అందరి మన్నలను పొందుతున్నట్లు శ్రీనివాస్ అభిమానులు తెలిపారు. తనకు చెందిన సుస్మిత గార్డెన్స్ లో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు నిర్వహించే వివాహానికి అతి తక్కువ రుసుము తీసుకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తారు విందు ఏర్పాటు చేసి ముస్లిం సోదరుల నుండి ఆశీర్వాదాం పొందుతున్నట్లు స్థానిక ముస్లిం సోదరులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మనసులో మైలు రాయిగ, ఆపదలో ఆదుకొనే ఆపద్ భాంధువుడిగా నిత్యం ప్రజల మేలుకోరే శ్రీరామ రక్షకుడిలా నిలిచిన ఎల్. శ్రీనివాస్ లాంటి వారు ఊరు కొక్కరు ఉంటే మత సామారస్యం లేకుండా, సమాజం లో సమస్యలేకుండా, అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన ఎల్. శ్రీనివాస్ లాంటి వారు నేటి సమాజానికి ఎంతో అవసరమని స్థానికులు తమ మనస్సులోని మస్తాను నిర్మొహమాటంగా పీపుల్స్ డైరీ కి వివరించారు.



## టిజిజివిబి బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 31 :
టిజిజివిబి బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి పాల్గొన్నార్ శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని విజయ్ కుమార్ షెట్కర్ కాంప్లెక్స్ నుండి హనుమాన్ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం ప్రక్కన భవనంలోకి నూతన భవన ప్రారంభోత్సవం జరిగింది అనంతరం బ్యాంక్ లో పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే పి సంజీవ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది,%ణజజ% ప్రధాన కార్యదర్శి పి. చంద్ర శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బసిరెడ్డి, రాహుల్ రెడ్డి, సంగన్న న్యాయవాది, శ్రీకాంత్ రెడ్డి, బి.రాజు, బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు (ఆదివారం) వేములవాడ గోశాలలోనీ 300 కోడె పిల్లల పంపిణీ

### అర్హులైన రైతులకు మాత్రమే అవకాశం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
అర్హులైన రైతులకు ఆదివారం వేములవాడ తిప్పాపూర్ శ్రీ రాజేశ్వర స్వామి గోశాల లోని 300 కోడె పిల్లలను ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదార్ పాస్ బుక్ కలిగిన అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న చిన్న కోడె పిల్లలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు అర్హులైన రైతులు సంబంధిత పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు తదితర పత్రాలతో గోశాలకు రావాలని కోడి పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణను సక్రమంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఫ్లెక్సీబుల్ వెపన్ అండర్ 12 విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం కోడం వైష్ణవి

### 25 వ జాతీయ సబ్ జూనియర్ వుషు ఛాంపియన్ షిప్

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : మే 31:



ఈ నెల 26/05/25 నుండి 31/05/25 వరకు తమిళనాడు లోని కె ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ జరిగిన జాతీయ స్థాయి వుషు పోటీలో మన గోదావరిఖని విద్యార్థులు తెలంగాణ తరుపున పాల్గొనడం జరిగింది. ఇందులో ఒక విద్యార్థిని థౌలు (కాటాస్ ) ఫ్లెక్సీబుల్ వెపన్ అండర్ 12 విభాగంలో కోడం వైష్ణవి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది అందుకు గాను తెలంగాణ వుషు జనరల్ సెక్రటరీ ఉమర్, జాయింట్ సెక్రటరీ సతీష్, వుషు పెద్దపల్లి జనరల్ సెక్రటరీ కుమార్, కోచ్ విష్ణు వర్ధన్, తల్లి దండ్రులు ఇలాంటి విజయాలు ఇంకా మన పెద్దపల్లి జిల్లా కు అందించాలని అందరూ మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది.

## ఖతార్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ వారి ఆధ్వర్యంలో ఖతార్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ సభ్యులు తదితరులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### టిజిజివిబి బ్యాంక్ నూతన భవన ప్రారంభోత్సవం

### రాష్ట్ర చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 31 :
తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను నారాయణఖేడ్ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టిజిజివిబి రాష్ట్ర చైర్మన్ కే .ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలో నూతన బ్యాంక్ భవనం ప్రారంభోత్సవ పూజ కార్యక్రమలు నిర్వహించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ కే.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన అన్నారు గతంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పేరుతో తెలంగాణ లోని పూర్వపు ఐదు జిల్లాల్లో ఖమ్మం, నల్గొండ, వరంగల్, మెదక్, మహబూబ్ నగర్, ఖాతా దారులకు గ్రామీణ బ్యాంక్ సేవలు అందించడం జరిగిందన్నారు ప్రస్తుతం 1.1.2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పేరుతో రాష్ట్ర%శీ% మొత్తం ఆయా శాఖలతో ఏకైక గ్రామీణ బ్యాంక్ గా అవతరించిదన్నారు ఈ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం 50%, %ాదీ×% 35%, రాష్ట్ర ప్రభుత్వం 15% వాటాలు కల్గిన పూర్తి ప్రభుత్వ బ్యాంక్ అని అన్నారు గ్రామీణ బ్యాంక్‌లో తొంబై లక్షల మంది ఖాతా దారులతో తెలంగాణ రాష్ట్రం మొత్తం విస్తృతమైన సేవలందిస్తూ రూ.73. 823.71 వేల కోట్ల వ్యాపార నీ కలిగి ఉందని చైర్మన్ కే.



ప్రతాప్ రెడ్డి అన్నారు కాగా 31.3.2025 సంవత్సరం నాటికి 675 కోట్ల నికర లాభాని ఆర్జించి రూ.8374 కోట్ల రిజర్వ్ తొ ప్రతిష్టమైన బ్యాంక్ అని అన్నారు ఈ బ్యాంకులో అన్ని రకాలైన డిపాజిట్ల పై అన్నీ ప్రభుత్వ బ్యాంక్ లకన్న అధిక వడ్డీ చెలిస్తున్నట్లు ఆయన చెప్పారు నారాయణఖేడ్ హబ్ నుండి మంజూరైన రూ. పది కోట్లు స్వయం సహాయక సంఘ రుణాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ అవకాశని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి రీజినల్ మేనేజర్ పి. సమత, చీఫ్ మేనేజర్ సి హెచ్ వినయ్ కుమార్, బ్యాంక్ మేనేజర్ బి. రాజు, తొమ్మిది శాఖల మేనేజర్ లు,బ్యాంక్ సిబ్బంది, ఖాతా దారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గోశాలలో కోడెల మృతి

### కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న గోశాలలో కోడెల మృత్యువాత కలకలం రేపుతోంది. ఇప్పటికే పదుల సంఖ్యలో కోడెలు మృత్యువాత పడినట్టు సమాచారం గోశాలలో పలు ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా గోశాలను తనిఖీ చేశారు. వెంటనే వెటర్నరీ వైద్య బృందాన్ని గోశాలకు తరలించి, మిగిలిన గోవులకు తగిన వైద్యం అందిస్తున్నట్లు కలెక్టర్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన మొక్కలు చెల్లించే కోడెలకే ఇలాంటి దుస్థితి రావడం బాధాకరం. దీనిపై అధికార స్థాయిలో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. కోడెల మరణాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోశాలలో మౌలిక సదుపాయాల లేమి పోషకాహార లోపం వంటి అంశాలపై అధికారులను నిలదీశారు. విచారణ నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం గోశాలలో పరిస్థితి ఉద్విగ్నంగా ఉండగా పలు పార్టీ నాయకులు భక్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇచ్చట వెటర్నరీ డాక్టర్ అభిలాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు






పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : మే 31:
గోదావరిఖని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను గోదావరిఖని 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది బ్లూ క్లోట్స్ సిబ్బంది కి సమాచారం అందించగా బ్లూ క్లోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి చిన్న పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటో ను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేయగా పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారం తో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బంది ని సంప్రదించగా పాపని తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. పాప ఎలా తప్పోయింది అని తెలుసుకొనగా పాప తల్లితండ్రులు లక్ష్మి నగర్ లో షాపింగ్ నిమిత్తం రాగా వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్ష్మి నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగింది. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్ లను 1టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాప ను అప్పగించిన 1 టౌన్ పోలీసులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలి




### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు తో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
హనంకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామానికి సీఎం సహాయనిధి నుంచి 5.12 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ తెలియజేశారు స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు లబ్దిదారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అద్వర్యం లో చెక్కులు అందజేశారు లబ్ధిదారుల్లో పెరుగు మధుసూదన్ జనగాం రాజు బొంకూరి లత కొత్తకొండ విజయ జనగాని చైతన్య వల్లాల జయ బండారి లక్ష్మి ఉన్నారు చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఎల్కతుర్తి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ సింగల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు గ్రామశాఖ మాజీ అధ్యక్షులు పాక రమేష్ మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల స్వామి సీనియర్ నాయకులు బొల్లెపోగు రమేష్ మల్లాచారీ కడారి సురేందర్ వినయ్ గౌడ్ ప్రదీప్ గౌడ్ జగన్ అంబాల తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



రాజంపేట మే 31 (నీలగిరి వార్త)
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను రాజంపేట్ మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి పూర్ణచందర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని, మండలంలోని ఉన్నత పాఠశాలలకు ఈ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు సమయానికి పాఠ్య పుస్తకాలు అందేలా అధికారులు తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డి, ఉపాధ్యాయులు లింగం, సూర్యపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చొరవను ఉపాధ్యాయులు, విద్యాధికారులు ప్రశంసించారు.

## వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల పదవీ విరమణ

### పదవీ విరమణ పొందిన వారికి ఘనంగా సన్మానం చేసిన ఆలయ ఉద్యోగుల సంఘం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పర్యవేక్షకులుగా వరి నరసయ్య సుప్రభాత గాయకులుగా మధు శ్రీనివాస్ ఎలక్ట్రిక్ హెల్పర్ గుండ అంజయ్య లు వీధులు నిర్వర్తించి పదవీవిరమణ చెందిన సందర్భంగా ఓపెన్ స్లాబ్ లో ఆలయ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ కూరగాయల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పురాణం వంశీ లతో పాటుగా ఆలయ ఉద్యోగులు పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు శాలవాలు కప్పి సత్కరించారు కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాపల్లి శ్రీధర్

### వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని కరీంనగర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ జ్ఞాపిక ఇచ్చరు మరియు బీజేపీ కార్యకర్తలు తదితరులు బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ కవాతు

### ఏసీపీ పరకాల



పరకాల నీలగిరి వార్త.

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఈ మేరకు పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి,ఇన్స్ స్పెక్టర్లు క్రాంతి కుమార్, సంతోష్, రంజిత్ తో పాటు ఎస్. ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహప్రవేశ శుభకార్యంలో పాల్గొన్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎక్కటీ నాగేశ్వరావు ధనలక్ష్మి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొనీ వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తోట హరీష్ పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న వరంగల్ జిల్లా పార్లమెంట్ టిడిపి నాయకులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలుగుదేశం పార్టీ "మహానాడు" కార్యక్రమన్ని 27, 28,23 తేదిలలో కడప జిల్లాలోని ఆంధ్రప్రదేశ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గము, కన్వీనర్ తెలుగుదేశం పార్టీ అర్షపల్లి విద్యాసాగర్ రావు వరంగల్ తెలుగుదేశం నాయకులు మహానాడులో పాల్గొన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియ జేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ చేపట్టన కార్య క్రమాలను వివరించారు. పార్టీని మరింత విస్తృతంగా ప్రజుల్లోకి తీసుక వెళ్ళాలని జిల్లా నాయకులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

## చల్లని నీటితో ప్రజల దాహార్తి తీరుస్తున్న వన్నాల అరవింద్ కుమార్ సమైక్య ఫౌండేషన్

### ప్రధాన కార్యదర్శి వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

"దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్" దేశ రక్షణ కొరకు సైనికులు పుట్టుకొస్తే, పేదవారి సేవకై వన్నల విజయమ్మ జయక్క వంశోద్ధారకునిగా "అల్లూరి సీతారామరాజు" సేవకునిగా ఉద్భవించిన వన్నాల అరవిందు కుమార్ సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్: "వన్నాల వెంకటరమణ" మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని, ప్రజల దాహార్తిని తీర్చడం కోసం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ప్రయాణికుల గొంతు తడపడం కోసం ప్రతిరోజు చల్లని మినరల్ వాటర్ రోజువారి పని నిమిత్తం హైదరాబాదు మహానగరం తర్వాత వరంగల్ నగరానికి తమ నిత్య అవసరాల రీత్యా విచ్చేస్తున్న, గ్రామీణ ప్రాంత ప్రజల దాహం తీర్చడం కొరకు, పోచం మైదాన్ ప్రాంతంలో అనారోగ్య రీత్యా మహాత్మా గాంధీ హాస్పిటల్ కు వస్తున్న ప్రజలు చద్ది అన్నాన్ని ఆరేగించే సమయంలో కుతికపడితే పెద్దన్నలాగా చల్లని మంచినీరును అందిస్తూ, వన్నాల విజయమ్మ జయక్క కడుపు చల్లగా ఉండాలి, వారి కుమారులు ఇటువంటి సేవలు మరెన్నో చేసి, వారు ఆ భగవంతుని ఆయుష్ పోసుకొని, ఆయురారోగ్యాల తోటి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, వీరి సేవలను కొనియాడిన ప్రజలు మనస్ఫూర్తిగా దీవనార్ధనాలు అందించడం జరిగింది.



## విశ్వకర్మ వీధిలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ విశ్వకర్మ వీధిలో శుక్రవారం రోజున గ్రేటర్ వరంగల్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపిచే స్వర్ణకారుల సమక్షంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐ గోపి మాట్లాడుతూ భద్రతాపరంగా కీలక అంశాలను తెలియ జేస్తూ, చైన్ స్నాచింగ్ పై, దొంగతనాలపై, అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలపై, రోహింగ్యా ముస్లింలపై, దొంగ బంగారాలపై ప్రత్యేక భద్రత సూచనలు తెలియజేశారు.

అత్యంత బాధ్యతయుతంగా వ్యవహరించాలని, గుర్తుతెలియని వారికి ఆశ్రమం ఇవ్వరాదని, బంగారం విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, గుర్తు తెలియని వారితో బంగారం వ్యాపారం చేయరాదని స్వర్ణకారులకు సూచించారు, ప్రతి దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పా



టు చేసుకోవాలని, సీసీ కెమెరా ద్వారా నేరాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కట్టా రాజేందర్, కందుకూరి చంద్రసేన, ఉప్పుల మోహన్, స్వర్ణకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుందాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుపుకుందామని,దానికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో సంక్షేమ పథకాల వివరాలు,ఫోటో గ్యాలరీ రూపం లో ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే పరకాల నియోజకవర్గంలోనిఅర్హులైన లబ్ధిదారులకు జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి



సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ,%బాాజ% వివరాలు,తదితర సంక్షేమ పథకాల వివరాలను ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## డి ఆర్ ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### నగర మేయర్ గుండు సుధారాణి.

### నక్కల గుట్టలోని డిఆర్ఎఫ్ కార్యాలయం

### నర్సరీల పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వర్షాకాలం నేపథ్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డి ఆర్ ఎఫ్) సిబ్బంది నిరంతరం అప్రమత్తం గా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ లోని నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో గల డి ఆర్ ఎఫ్ కార్యాలయం తో పాటు నర్సరీ నీ మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం.గా తనిఖీ చేసి సమర్ధవంతంగా నిర్వహించుటకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కార్యాలయంలో ఉన్న బోట్లను పరిశీలించి వాటి పని తీరును స్థితి గతులను (కండిషన్) అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణ తీరు ను అడిగితెలుసుకున్నారు.

నర్సరీ నీ సందర్శించిన మేయర్ ఇందులో పెంచబడుతున్న మొక్కల రకాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని రాబోవు వనమహెూత్సవాన్ని దృష్టి లో ఉంచుకొని ఎక్కువ మొత్తం లో



మొక్కలను పెంచాలని మొక్కల పెంపకానికి అందజేతకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ ,సి పి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత ఏసిపి రజిత డి ఈ రాజ్ కుమార్ టి పి ఎస్ రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

### ఉద్యోగులను సన్మానించిన ముఖ్య ఆరోగ్యాధికారి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బల్దియాలో సుదీర్ఘకాలం సేవలు అందించి శనివారం పదవి విరమణ పొందిన తోట బిక్షపతి సానిటరీ జవాన్ ఎండి గౌస్ అటెండర్, బోర్ వెల్స్ ఎర్ర సరోజన పీహెచ్ వర్కర్) లను బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి శాలువాలతో సత్కరించి జ్ఞాపకలను ప్రధానం చేశారు.

శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జె ఏ సి కోశాధికారి స్వర్జన్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని నగర పాలక సంస్థ తరపున ప్రజలకు సేవలు అందించడం గొప్ప అదృష్టమని పదవి



విరమణ పొందుతున్న సిబ్బంది శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్ గౌరవ అధ్యక్షులు ఏల్పుల ధర్మరాజు ఉపాధ్యక్షులు పోశాల స్వామి జేఏసీ కార్యవర్గ సభ్యులు వర్కాల ఆదాం కాగితాల ఎల్లన్న భైరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లోశనివారం నిర్వహించిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ను వైభవంగా, అట్టహాసంగా నిర్వహించేందుకు అన్నిశాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖుషి మహల్ లో ఏర్పాటు చేయనున్న జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, హాఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ శాఖల సంక్షేమ అభివృద్ధి స్టాల్స్ ,



శకటాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి ఏర్పాట్లు రేపటి వరకు పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడమైంది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి డిఆర్డిఓ కౌసల్య దేవి , వరంగల్ ఖిలా వరంగల్ తాసిల్దార్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మేయర్ కమిషనర్

### 12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు డ్రైయిన్ల పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధి లోని 28,29 డివిజన్ ల పరిధి లో గల 12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు గల డ్రైయిన్ ను శనివారం నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడేతో కలిసి క్షేత్ర స్తాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యం లో రెండు డివిజన్ల పరిధి లో గల డ్రైన్ ల ప్రధాన నాలా తో పాటు రైల్వే ట్రాక్ వైపు గల డ్రైన్ మేదరి బస్తి వద్ద గల డ్రైన్ స్థితి గతులను పరిశీలించడం జరిగిందని వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముంపు ప్రాంతాల నివారణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని రైల్వే ట్రాక్ వెంబడి



అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాల్సింది గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇంచార్జ్ ఎస్ ఈ, సిపి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ ఏసీపీ శ్రీనివాస్ ఈ ఈ రవికుమార్ టిపిఎస్ శ్రీకాంత్ ఏఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి అహల్యా బాయి 300 జయంతి ఉత్సవాలు

### జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

రాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా కరీమబాద్ ప్రాంతం ఎస్ ఆర్ ఆర్ తోట కనకదుర్గా గుడిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ.సతీష్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తరతరాలకు స్ఫూర్తి ప్రదాత,లోకమాత రాణి అహల్యాబాయి హెూల్కర్నీ స్మరించుకుంటూ వారి ఔనత్యం గురించి కొనియాడారు. ప్రత్యేకించి హిందూ ధర్మ సంరక్షకురాలిగా ఆమె స్మరింపబడుతున్నది దేశంలో రామేశ్వరం నుండి శ్రీనగర్ వరకు,కాశీ నుండి సోమనాథ్ వరకూ ఆమె పునర్నిర్మించి,పునరుద్ధరించిన ఎన్నో దేవాలయాలు,వాటికి అనుబంధంగా ఉన్న ధర్మసత్రాల రూపంలో ఆమె విడిచివెళ్లిన వారసత్వ సంపద మనకు కనబడుతుంది..అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కాసు శిల్ప, నియోజవర్గ కన్వీనర్ కర్నె.రవీందర్ గోకికర్.అనీల్,బైరీ. మురళీకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం.హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కనుకుంట్ల రంజిత్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బైరీ శ్యామ్, గౌడ సదానందం, బైరీ నాగరాజు, కొత్తపల్లి రాజేష్, ఇనుముల అరుణ్, ఇనుముల అజయ్, బండి సుజాత,మంతెన అపర్ణ,మార్తా ఉషారాణి, ఐతం స్వరూప, తోటకూరి. రాజేశ్వరి,పిన్నా. నిహారిక,కందకట్ల. మల్లిఖార్జున్,వంగ. సంపత్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

మండల పరిధిలోని రాబోయిన గూడెం పంచాయతీ బోటి గుంపు గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన భక్త ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉండే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి, పంటలు పుష్కలంగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ రాము, గ్రామ పెద్దలు బొల్లి రామారావు, ఈశం శేఖర్, బానోత్ శంకర్, గ్రామ ప్రజలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తాత మధు జన్మదిన వేడుకలు



ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి:

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి తాతా మధుసూదన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుల్లమద్ది రవి,మహమ్మద్ జాఫర్ హుస్సేన్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, భూకే సురేష్, రామ్ లాల్ పాసి, నీలం రాజశేఖర్, ఎస్.కె చాంద్ పాషా కడగంచి వీరస్వామి, పరికపల్లి రవి, ములుగుండు ఉపేందర్, మునిగంటి శివ, ఎస్కే ఇమ్రాన్, బజారు సత్యనారాయణ, పూదిరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా పున్న రాజేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నూతన అధ్యక్షునిగా పున్న రాజేష్ ని ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి తెలిపారు. అధ్యక్షుని తోపాటు ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్,కోశాధికారిగా వీరా చారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ట్రస్మ కొత్త జిల్లా కమిటీకి రాష్ట్ర స్థాయి నాయకులు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం కామారెడ్డి లోని హెూటల్ అమృత గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్,రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ కడారి అనంత రెడ్డి,చింతల రాంచందర్ తదితరులు హాజరయ్యారు.